# మంచి మనస్సులు



త్రీ రపప్పా రప్పా రరం
తరం.... తరం.... టరం

అన్న ప్రియ కృతిలోని ఒక్కొక్క చరణాన్ని ఒక్కొ స్థాయిలో పాడుతూ తలదువ్వుకుంటున్నాడు వేణుగోపాలం.

హఠాత్తుగా పాటవాపి వంటింట్లోకి పరు గెత్తాడు.

"లలితా !"

పూజ చేసుకుంటున్న లలిత ఇటు తిరిగింది.

"ఇటురా ! ఒక నిమిషం.... అర్జెంటు...."

అయిదు నిముషాలయింది. ఆమె వచ్చింది.

అతడి కళ్లల్లోని వెలుగు చూచింది. ఇందాకటి సంగీతం కూడా విన్నది మరి. ఏమిటీ— అని అడిగింది నోరు తెరవకనే.

"సువార్త, సుందరీ ! సువార్త ! ఇవాళ మీ వాగుడి చేతికి రెండు వంతుల నలభై రూపాయలు లొస్తాయి."

"ఎక్కడి నుండి ?"

"మహా ఘనత వహించిన సర్కారు వారి నుండి! వారు మన ఇంక్రిమెంటు ఇవ్వకుండా రెండేళ్ళు లిద్దరోయి— ఈ మధ్య మేలుకున్నారు."

"ఓహో—"

"అంచేత ఈ శుభసమాచారాన్ని నేను నీకు ఏదయినా కొని పెట్టదలచుకున్నాను. ఏం కావాలి కోరుకో !"— అని గర్వంగా, భక్తుడి ఎదుట ప్రత్యక్ష మయిన మహావిష్ణువులా అడిగాడు వేణు. ఆవిధంగా అతడు అడగ గల్గిన అవకాశాలు వాళ్ళ జీవితాలలో ఎప్పో రాలేదు.

తన భర్త మీద జీవితం చల్లని చూపు చూడ లేదని—ఎందరో భార్యల్లాగే లలిత కూడా నమ్మేది.

ఇప్పుడతడి చూపులో, మాటలో చిందుతున్న సంతోషం ఆమె గమనించింది. నచ్చిన బొమ్మతో ఆడుకుంటున్న బిడ్డను చూచిన తల్లిలా— నిండి పోయింది ఆమె మనసు.

"ఊ— కోరుకో ! ఒక జత బంగారు గాజులు —ధర్మవరం పట్టుచీర— మహాబలిపురం యాత్ర —ఏది కావాలో కోరుకో—"

"నాకేమీ వద్దండీ— చింతా చికాకూ లేకుండా, హాయిగా నవ్వుతున్న మీరే నాకు అన్ని బహుమతులూను—"

"ప్రతి రత్నాకరం చదవడం మానేయి—"

"నిజంగానే నాకేమీ వద్దు—"

"అట్లాకాదు. నేను ఏదో ఒకటి కొన దలచు కున్నాను నీకు—"

"అయితే మీ ఇష్టం— మీకేది నచ్చితే అది తీసుకురండి—"

"అదుగో ఆ మాటంటేనే నాకు మండు కొస్తుంది. నిన్నొక మనిషిగా పిలిచి ఏమికావాలని అడుగుతున్నానా ?—నీ ఇష్టా నిష్టాలు తెలుప కుండా నా ఇష్ట ప్రకారం కొనమంటావేం ? నీకు మనసులేదా,— నీ కొక అభిప్రాయం ఉండదా— నువ్వొక వ్యక్తివి కావా— అన్నీ నాకు వదిలేస్తే ఏమిటని నీ అర్థం ?.... నువ్వు ఒక మనిషివి. నా నీడవి కావు. అది తెలుసుకో—" అని గబగబ బట్టలు మార్చుకోసాగాడు వేణుగోపాలం.

"ఏమిటో బాబూ—నాకేమీ తెలియదు—" అంటూ వడ్డన కుపక్రమించింది లలిత.

భోజనం ముగించి బయటపడి తొమ్మిదిన్నరకు బస్‌స్టాండ్‌లో నిల్చుని ఉన్నాడు వేణుగోపాలం— డెబ్బై తొమ్మిది మంది గల 'క్యూ'లో డెబ్బై ఆరవ వాడుగా.

పది అయింది. మూడు బస్సులు రావడం, వాటిలో రెండు ఆగక పోవడం, ఆగిన ఒక దాని కోసం 'క్యూ' చచ్చి బ్రతకడం— అన్నీ జరిగాయి.

నాలుగవ బస్సు వచ్చి సగం జనం తగ్గేసరికి పదీ పది అయింది. వేణు ఆఫీసు పదింబావుకు మొదలవుతుంది.

ఆఫీసుకు వెళ్ళి చెక్కు అందుకుని బ్యాంకికి పంపాలి. ఆ వేళ శనివారం. పన్నెండు దాటితే బ్యాంకు వాళ్ళు డబ్బులివ్వరు. ఇవాళ ఆ డబ్బు అందక పోతే చాల ఘోరంగా ఉంటుంది. నిప్పుల మీద నిల్చున్న వాడిలా చిందులు త్రొక్కాడు వేణుగోపాలం. తన ప్రక్కనున్న, సూటువేసుకున్న బట్టతలాయనతో అంతవరకూ స్పైస్ మూలవ పోరనూ అతీ మాట్లాడిన వాడల్లా ఘొమ్మని విసయం మార్చేసి— "ఛీ ! వెధవ బస్సులూ, వెధవ జనమూ....కారు గనుక ఉంటే ఈ చండాల మంతా లేదు. అనుకున్న చోటికి, అనుకున్న వేళకు వెళ్ళి పోవచ్చు—" అన్నాడు వేణు.

సూ. వే. బట్టతలాయన ఒకసారి తలమీది దర్మాన్ని రుమాలుతో తుడుచుకుని— "వ్వ"— అన్నారు.

అంటే ఏమిటని మీ ఉద్దేశం— అని కళ్ళతో అన్నాడు— ఖాళీగా వెళ్ళి పోతున్న టాక్సీని పిలవ డానికి డబ్బుల్లేని వేణుగోపాలం.

ఆ టాక్సీని గమనించని సూ. వే. బ. త. చెప్ప సాగారు— "అబ్బే, కారులున్నా లాభం లేదండి ! నాకు చూడండి, ఒకటికి రెండు కార్లున్నాయి. కాని ఏం లాభం.... ఒకటేమో మా ఆవిడ తీసుకు వెళ్తుంది. ఇహ రెండోది దాది, దానిని మా అబ్బాయి తీసుకు వెళ్ళి లారీకి గుద్దించాడు. అంచేత ఇదిగో ఇక్కడ 'క్యూ'లో ఏడుస్తున్నాను.... గనుక కారుల విష యంలో మీ నమ్మకం ఉత్త భ్రమ మాత్రమే అని చెప్పగలను.... కారు ఉంటే హాయిగా, జోరుగా ఉషారుగా వెళ్ళిపోవచ్చునికదూ అన్నారు.... అది చాల పెద్ద అచ్చు పొరబాటు ! కారు అంటూ ఉంటే మీ ఒక్కరికే ఉండదుగా— అదృష్టవంతులైన వాళ్ళందరికీ ఉంటాయి కార్లు. . ఆ తర్వాత మరి, కార్లు నడవడానికి రోడ్లు కావాలిగా— రోడ్లు ? ఆ రోడ్ల మీద అడ్డదిడ్డంగా సవాలక్ష కార్లు, లారీలు, బస్సులు, సైకిళ్ళు, మనుష్యులు— వీటన్నిటిని మించి ఎద్దుబండీలు, ఉంటాయి. చూశారా, అందుకని కారున్నా సరే ఈ త్రొక్కిడి, ఈ జనమూ ఇంకో విధంగా అనుభవించక తప్పదు." అని చాల వివరంగానే చెప్పారాయన.

అవును— ఇదీ నిజంలాగే ఉంది అనుకుని తల వూపాడు వేణు. కాని లోలోపల ఎక్కడో ఏదో బంకమట్టి ముద్దలా ఉన్నట్లనిపించింది.

ఇంతలో ఒక వింత విషయం జరిగింది.

ఒక ఖాళీ బస్సు వచ్చింది ! ఆ 'క్యూ'ని మింగ సాగింది.

పదకొండింటికి ఆఫీసు చేరగలిగాడు వేణుగోపాలం. ఆఫీసు చేరగానే ఆఫీసరుగారు వచ్చారా అని అడిగాడు పంకాల క్రింద తిరుగుతున్నారని.

కిటికీ ప్రక్కగా కూర్చున్న వేణుగోపాలానికి పంకాతో అవసరం లేదు. కాని దాని గాలి అతడి టేబిలు మీదికి రాక మానదు: అక్కడి కాగితాలని రెపరెపలాడిస్తూ ఉంటుంది. ఇంతక్కా కిటికీలోంచి గాలి వస్తూంటే పంకా ఎందుకు వేసుకోవాలో తెలియదు వేణుగోపాలానికి. ఆ మాటే మనసుపోపాటి చెలితే ఆగుర్నారనూ, వేలుపడితే, పోట్లాట కొచ్చాడు. "చెమటతో తడిసి చస్తున్నాం మేము. ఇది ఆఫీసు పంకా, దీన్ని ఆపమనడానికి నువ్వెవరు ? పంకా అక్కర్లేకపోతే వెళ్ళి వరండాలో కూర్చో—" అన్నారు. ఏమిటో— అసలిలాంటి వాడు ఒక మనిషిని గమనించరు కదా !

గడియారం టంగుమని పలికింది. పదకొండున్నర యింది. ప్యూన్ రజాక్‌ని బ్యాంకికి పంపి అర గంటయింది. పాడింటో గంటలో వస్తాడేమో తన డబ్బుతో....

"వేణుగోపాల్ గారూ !"

స్ప్రింగ్ గొంతువిని అదిరి పడి లేచాడు ఆ పేరు గలవాడు. స్ప్రింగ్ పిలిచాడంటే పెద్ద దొరగారు పిలుస్తున్నారన్నమాట.

వెళ్ళి పెద్ద దొరగదిలో నిల్చున్నాడు వేణుగోపాలం. విశాలమైన మంచంలాంటి టేబిల్‌కొకవయాశా, కోడనంటే పెట్టుకుని భయ భక్తులతో నిల్చుని ఉన్నాడు. దంతం రంగు టెలిఫోను, గాజు పలక మీద పార్కర్ పెన్నులు రెండు, రంగుపెన్సిళ్ళు, చిన్న తెల్లకాగితాల పుస్తకం, ముచ్చటయిన పేపర్ వెయిట్‌లు నాలుగు, రెండు ట్రేలు, ఇన్— ట్రే— గల ఆ టేబిలు ఉపరితలం ఇంకేదో లోకానికి అద్దం పట్టినట్లుంది.... తాను లోపలికి రావడం గమనించకుండానే గ్రహించిన దొరగారు తన వైపు చూడకుండా, ఎదుట ఉన్న ఫైలుని చూస్తూ పైపుని పీలుస్తూ మధ్యమధ్య కళ్ళు మూస్తూ మళ్ళీ తెరుస్తూ, పొగ విడుస్తూ ఉంటే— వారి దృష్టిలో తన నొక మనిషా, లేక ఆ గదిలో ఉన్న వస్తువులలో ఒకటా అన్న సంశయం వచ్చింది వేణుగోపాలానికి.

ఆ సంశయం అట్టేకాలం బతకలేదు.

"ఇదిగో చూడూ ! నువ్వు ఏమిటి ?—"

లేని ఉనికో లేక మట్టిలో పడి పిడ్లాడుతున్న వాడిని ఇంగ్లీషు మాట్లతో రావడం మొదలయింది.

ఆ గొంతే మళ్ళీ పలికింది— "నువ్వు గుమాస్తావి...."

నువ్వు పెద్ద యంత్రంలో ఎక్కడో చాల చిన్న మరవి.

మహారణ్యంలో— లేత ఆకువి.

సాహిత్యంలో 'కామా' గుర్తువి.

మహా సముద్రంలో నీటి బొట్టువి.

పది వేల లక్షల కోట్లలో ఒక— అంకెవి.

—"నువ్వు గుమాస్తావి. అంతే కాని డైరెక్టరువి కావు ... బహుశా ఎప్పుడూ ప్రమాదం కూడా లేదు...."

నవ్వు— రాక్షసుడి కోరల్లాటి, గుండెల్లోకి విసిరే బల్లెంలాటి, బట్టల్లోని వాడి మీద తీరో డగ్గి చలిగాలి లాటి— నవ్వు

## మందీ మరొక్కడూ

…తరువాత ఆ 'హోటల్'ని 'ఫ్లాగ్' చేసి కొంతం అక్కడ పెడితే, విషయం ఏదో నేను తీసుకోగలను—''

అసలు విస్మయాన్ని తల, తోక ఇప్పుడే గ్రహించిన వేణుగోపాలం పలికాడు— ''ఈవెనింగ్ కాలేజీలో చదువుతామనేవారికి సాధారణంగా 'పర్మిషన్' ఇవ్వమనే 'రూల్' ఉంటుందండీ... అలాగే ఇస్తున్నామండి.... ఫైలు రెండుసార్లు తిరగడం ఎందుకని ఒక్కసారే 'డ్రాఫ్ట్' కూడా పెట్టేశా నండీ—'' అని వివరించాడు.

''అదే చేయవద్దన్నది— నేను విడికి 'పర్మిషన్' ఇవ్వదలచుకోలేదనుకో —, ఇప్పుడు ?'' అని, బ్రహ్మాండమైన సమస్యని సృష్టించి పారేసిన పోజులో తలను వెనక్కు వాల్చాడు తన ఆఫీసులో కాగితాలు నడిపే వారిలో ఒకడయిన ఈ కుర్రవాడి వైపు ఒక్కక్షణం చూచి, ఆ ఫైలు మీద ఏదో గీకి, దానిని నేల మీదకు విసిరి పారేసి, పైప్‌ని గట్టిగా పీల్చి పైకి చూశారు డైరెక్టరుగారు. ఇంక వారి దృష్టిలో తను లేనని తెలిసి బయట పడ్డాడు, వేణుగోపాలం.

అతడి మనసు ఏమిటో గోలగోలగా ఉంది. ఎవరో లోపల్నుంచి ఏదేదో అడుగుతున్నారు; ఏం చెప్పాలో తెలియలేదు. కుర్చీలో కూలబడి ఎక్కడో చూస్తున్నాడు వేణు. బంకమట్టి ముద్ద .... బరువుగా కదిలినట్లయింది.

సరిగ్గా ఆ సమయంలో రజాక్ రూపంలో అగుపించింది ధ్రువతార.

వేణుగోపాలం అంతరంగంలోని గొంతుకలు చచ్చినట్లు వూరుకున్నాయి.

''ఇదిగోనండిసార్.... అన్నీ కొత్త నోట్లు !'' అని రెండు వందల యాభై రూపాయలిచ్చాడు రజాక్.''

''ఇంద, నువ్వుంచుకో—'' రెండు వందల ముప్ఫై తొమ్మిది రూపాయలు తీసుకున్నాడు వేణుగోపాలం.

అతడి జేబులోకి వెళ్ళాయి ఆ నోట్లు.

అతడి లోలోపల క్రొత్త బలం— కాల్షియం గ్లూకొనేట్ ఇంజక్షన్‌లా— పాకింది.

అతడి మనసు డైరెక్టర్ జనరల్ అమ్మ మొగుడిలా వుంది.

అరఘంట తర్వాత ఒంటిగంటయింది. కాని వెంటనే ఆఫీసు విడవలేక పోయాడు వేణుగోపాలం. పనంతా ఒక పద్ధతిలో తెముల్చుకుని బయట పడేసరికి రెండయింది. తనకు డబ్బు వచ్చిన విషయం ఆఘ్రాణించి— సినిమా, టీపార్టీ— అంటూ స్లోగన్లు మొదలెట్టారు గురునాథమూ ఇంకో ఇద్దరు మిత్రులూ.

సరే, మ్యాటనీ చూశారు. ఆరయింది. హోటలు కెళ్ళితే ఇంకో మూడు రూపాయిలు వదిలాయి. అక్కడితో తమతమ జీవితాశయాలు నెరవేరినట్లుగా సెలవు తీసుకున్నారు మిత్రులు ముగ్గురూ.

వేణుగోపాలం ఒక్కడే మిగిలాడు.

ఇటూ అటూ తోసుకు పోతున్న మూకని చూస్తే జాలివేసింది అతడికి. ఉత్తకాళ్ళే గాని మోహాలున్నట్లు అనిపించలేదు ఆ గుంపుకి. ఏమిటో ఈ గుంపు, ఎక్కడికో ఈ తొందర— పాపం, వీళ్ళందరికీ కాసేపు ఆగి, నిలబడి ఆలోచించి, ఏ సినిమాయో చూసి, వాళ్ళవాళ్ళకి ఏదయినా కొనుక్కు వెళదామని వుండదు కాబోలు— ప్చ్, పాపం !

నెమ్మదిగా నడుస్తున్న వేణుకు—ఉన్నట్లుండి, తన చెప్పులలో ఒకటి తత్సంబంధమైన పాదంతో సహకరించడం లేదని తెలియ వచ్చింది. చూడగా కుడి పాదపు చెప్పు చాల కీలకమయిన చోట వీడి పోయినట్లు కనబడింది. ఇంకొకప్పుడయితే చెప్పు మీద చాల కోపం— మధ్యాహ్నం డైరెక్టరు మీద వచ్చినంత కోపం— వచ్చి ఉండేది. కాని, ఇపుడతడు చాల అసాధారణమయిన దశలో, ఆ సెల


# కాల్గేట్‌తో చెడ్డ శ్వాసను నిరోధించండి రోజంతా దంతక్షయం జరుగకుండా కాపాడుకొనండి!





ఎందుచేతనంటే: ఒక్కసారి తోముకుంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసనను మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మక్రిములను **85%** వరకు తొలగించును.

కాల్గేట్ 10 మందిలో 7 గురికి చెడ్డ శ్వాసను వెంటనే నిరోధించిందని మరియు భోజనం అయిన వెంటనే కాల్గేట్ పద్ధతిలో పళ్ళు తోముకొనుట వల్ల ఎక్కువ మందికి దంతక్షయమును బాగా అరికట్టిందని, పూర్వము దంతశాస్త్ర చరిత్రలో ఎన్నడూ తెలియ జేయనంతగా శాస్త్ర పరిశోధనల వల్ల నిరూపించబడినది! ఒక్క కాల్గేట్ మాత్రమే దీనికి రుజువును కలిగివున్నది.

పిల్లలు కాల్గేట్‌తో సక్రమంగా పళ్ళు తోముకునే అలవాటును తేలికగా అవలంబిస్తారు, ఎందు చేతనంటే ఎక్కువ సేపు నిలచే దాని పిప్పరమెంట్ లాటి సువాసనంటే వారికి చాలా ఇష్టం.

మీకు పౌడర్ కావాలంటే, ఈ లాభములన్నింటినీ కాల్గేట్ టూత్ పౌడర్ ద్వారా పొందగలరు.. ఒక డబ్బా నెలల తరబడి వస్తుంది..




శుభ్రతకొరకు, తాజా శ్వాసకొరకు మరియు పండ్లు తెల్లగా వుండుట కొరకు కాల్గేట్‌తో పండ్లను సక్రమంగా తోముకొనండి.

*...ప్రపంచములోని ఏ ఒక్క ఇతర డెంటల్ క్రీమ్‌లకన్నా కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు.

చెప్పుల్ని అలా గిరవాటేసి, క్రొత్తవి—పరిక్రొత్తవి కొనగలిగి ఎటో ఉన్నాడావె! అందుకని ఆ చెప్పుల మీద జాలివేసింది వేణుగోపాలానికి. 'మై డియర్ చెప్పులారా! పాపం మీరు— నాకు రెండున్నర సంవత్సరాలు అమోఘమైన సేవ చేశారు నేను తొక్కిపెట్టినట్లా నలిగారు. ఒకటి రెండుసార్లు కాలోలు అతుకుల కోసం అడిగారు అవి ఇచ్చేసిం తర్వాత మంచి అబ్బాయిల్లా మెలిగారు కాని,— ఇప్పుడు నన్ను మీరు క్షమించాలి— మనం విడిపోక తప్పదు—' అనుకుంటూ—

విశాలమైన హాల్లో, చెప్పుల గోడల మధ్య, నియాన్ దీపాల క్రింద, మంచి కుర్చీలలో చేరగిలబడి కూర్చుని, పాదాలకు క్రొత్త లక్షలు తగిలిస్తున్న వారిని క్రీగంటితో చూస్తున్న అదృష్టవంతుల లోకంలోకి అడుగు పెట్టాడు వేణుగోపాలం

పది నిముషాలక. లతడి దగ్గర కొచ్చాడు షాపు కుర్రవాడు.

"బూట్లా, శాండల్సా.?" అని అడిగాడు

"చెప్పులు—" అన్నాడు వేణుగోపాలం తనొక మనిషి, తనకొక ఇష్టం ఉంది అన్న విషయం స్పష్టం చేస్తూ

షాప్ కుర్రవాడు ఒక జత నల్ల చెప్పులు తెచ్చాడు అవి వేణుగోపాలం పాదాలకు సరిపోయాయి కాని—

"ఇట్లాంటివే నాకు 'బ్రౌన్' రంగులో కావాలి" కుర్రవాడు, చెప్పుల గోడలోంచి ఇటుకరాయి లాంటి అట్టపెట్టెని పెకలించి తీసుకొచ్చాడు ఆ చెప్పుల్ని వేణుగోపాలం పాదాలకి తొడిగాడు.

వేణు రెండు క్రొత్త చెప్పులతో ఇటూ అటూ ఏడడుగులు వేశాడు కాని స్నేహం కుదుర లేదు

కొద్దిగా పాదం వేలికి తగులుతున్నట్లు అనిపించింది వంగి చూశాడు నిజమే! చెప్పుల పొడవు ఓ అంగుళం తక్కువ

"అబ్బే, సరిపోలేదు—"

"ఇది ఆరో నెంబరు, మీ సైజేసార్"

"దీని తర్వాతి సైజు ఏడోది— తీసుకురా!"

"అది పెద్దదవుతుంది సార్—"

"ఏమిటయ్యా నీ గోల— నా పాదం సైజుని పాదందే గాని మీ అట్టపెట్టె మీది అంకె కాదుగా—"

కుర్రవాడు మళ్ళీ వెళ్ళి వచ్చాడు

ఆ తర్వాతి సైజు వేణుకి పెద్దదయింది కాస్త చిరాకనిపించింది వేణుకు

"మొదట చూసిన ఆ నల్లవే బాగున్నాయి సార్—" అని సూచించాడు షాపు కుర్రవాడు

"నల్లవు రంగు నాకు నచ్చదు"

"అయితే ఉండండి— అవి బ్రౌన్ రంగులో ఇంకో జత చెప్పులు తెచ్చాడు కుర్రవాడు. అవి వేణుకు సరిపోయాయి. 'అమ్మయ్య! అనుకున్నాడు కుర్రవాడు

కాని వేణు— "అబ్బే, ఈ కలర్సా, లేసు అల్లికలూ చూస్తే నాకు రోత... అసలు ఈ డిజైను బాగులేదు" అన్నాడు.

కుర్రవాడి ఓపిక కొంత కర్పూరమయింది —"మరేం చెయ్యమంటారు సార్ దేశంనిండా మా షాపు బ్రాంచీలు రెండున్నరవందలున్నాయి.

మా కంపెనీ పాదరక్షలు ఏటా అయిదు కోట్ల జతలు అమ్ముడు పోతాయి. అట్లాంటప్పుడు అయిదు కోట్ల మందికీ అయిదు కోట్ల డిజైన్లు రమ్మంటే ఎలా వస్తాయి? ఏవో కొన్ని డిజైన్లు, కొన్ని రంగులు వస్తాయి వాటిలో ఏదో ఒకటి ఎన్నుకోవాలి గాని, మీ ప్రత్యేక—అభిరుచి ప్రకారం కావాలి అంటే కష్టమే సార్—" అన్నాడు.

ఇదేదో పాతపాటే, పదేపదే పాడుతున్నారు! లోలోపల, బాపోయ్, ఆ బంకమట్టి ముద్దకు ఏదో ఆకారం వస్తున్నట్లుంది పాత చెప్పులనే తొక్కుకుంటూ రోడ్డు మీదకొచ్చాడు వేణు సందులోకి తిరిగాడు

'అక్కడొక జనులు వాడే పాలియిత్' పొత్త రొకటి రోడ్డుమీద నవ్వింది అతడిని చూసి

ఎవరో తరుముతున్నట్లుగా నడవసాగాడు వేణుగోపాలం

అట్లా తాను నడుస్తున్నట్లు తెలిసిన క్షణం తక్కున ఆగిపోయాడు. తోచింది నెమ్మదిగా నడవొద్దామని నాలుగడుగులు వేశాడు

'అయ్యా! మీ చెప్పు ఇట్లా ఇవ్వండి— బాగు చేసిస్తా—'

ఎవరు వారు— తన్నే గాక, నడకలో ఉన్న తన చెప్పు స్థితిని సైతం గమనించి— తన అవసరాన్ని గుర్తిస్తున్నారు—? అనుకున్న మరుక్షణం ఒక ప్రక్కగా కూర్చుని ఉన్న చెప్పులు కుట్టే మనిషి కనుపించాడు

వేణు ఆగి, వాడిని సమీపించి, తన కుడి చెప్పుని వదిలాడు వాడు దానిని పరిశీలించి, కుట్టసాగాడు కుడుతూ అన్నాడు— "అయ్యా— ఇది బాగా అరిగి పోయిందండి, క్రొత్తవి కుట్టించుకోండి దొరా—"

"క్రొత్తవి ఎంతవుతాయి?"

చెప్పుల వాడిలో ఆశ మొదలయింది

"మంచి తోలువేసి, గట్టిగా కుడతానండి. ఎంత తిరిగినా రెండేళ్ళు నడవాలి! ఆ..! మరి.. ఆ రూపాయ లవుతుందండి—"

"నాకు 'బ్రౌన్ రంగులోనే కావాలి చెప్పులు"

"అట్లాగేనండి—"

"ఇది నిను కాలివేళ్ళ దగ్గరొక పట్టీ— దానికి కొంచెం వెనక ఇంకో వెడల్పు పట్టీ ఉండాలి—"

"ఓ - అట్లానే—"

"బొటన వేలికి 'రింగ్' ఉండాలి ఏం. ఇంక దానికి ఒకటిన్నో, రెండో స్ట్రాప్స్ ... ఉండాలి— చాల సింపుల్‌గా ఉండాలి—"

"ఓ మీ రెట్లా చెబితే అట్లా కుట్టి పెడతాను దొరా ఏది జాడాక చెప్పండి. కుట్టి నాకు చూడండి. అవసరం ఉంటే మార్పులు చేసి ప్తాను తమరికి పూర్తిగా తృప్తి కల్పించినాకనే డబ్బు లివ్వండి—" అన్నాడు ఆ వేళ పొద్దుట నుండి రూపాయి బేరం ఒక్కటే సంపాదించిన చెప్పులవాడు

వేణుగోపాలానికి తానొక క్రొత్త ప్రపంచంలోకి వచ్చినట్లనిపించింది

— "మీ రెట్లా చెబితే అట్లా—"

— "తమరికి పూర్తిగా తృప్తి—"

ఆహా!! ఆహాహా!!!

అంతేగాని—

— "అయిదు కోట్ల జతలు—"

— "ఏదో ఒకటి తీసుకోవాలి గాని—" కాదు! మరి? మరి.. ఆ.. అదీ. బంకమట్టికి ప్రాణమే కాదు రాక్షసుడి రూపమూ వచ్చింది నేను నాగరికతను అని నవ్వుతున్నాడు!

విశాలమైన— గంభీరమైన— పెద్ద మనిషి గొంతుకొత్తుతుంటున్నాడు, బాబోయ్!!

"అయ్యా ఇదిగో పాతచెప్పు! ఏదీ ఆ పాదం ఈ అట్ట మీద ఉంచండి, కొలత తీసుకుంటా—"

బలి శిరస్సు మీద వామనుడిలా అట్ట మీద కుడిపాదం ఉంచిన వేణుగోపాలుడిలో ఎక్కడో ఉన్న ధైర్యం పెరిగినట్లయింది 'త్వరగా నాగరికతని బలితను తొక్కగావాలి— '[illegible]' కాని తీరాలి'

దీని పెద్దదగు, ఇంకా పెద్దదయి వికటించి ఉంపింది

పళ్ళులేని రాక్షసుడు పాపం, తలవంచుకు నిల్చున్నాడు!

"రేపిపాటికి క్రొత్త జోళ్ళు తయారవుతా యండి—" అన్నాడు చెప్పులవాడు.

పాత చెప్పులలో పాదాలుంచి చకచక నడిచాడు వేణు సందు విడిచి పెద్ద రోడ్డు మీదకి నడిచాడు

నడుస్తూ నడుస్తూ—

'అరె! ఈ పాత జోళ్ళు బాగానే ఉన్నాయే— రేపు క్రొత్తవి వచ్చినా వీటిని విడవక్కర్లేదు— అనుకున్నాడు! ★

